అగ్రి బాధితుల సమస్యల పరిష్కారానికి కమిటీల ఏర్పాటుపై హర్షం

విశాలాంధ్ర - బెలగాం: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడంపై అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు హర్షం వ్యక్తం చేశారు. శనివారం అగ్రిగోల్డ్ కస్టమర్స్ ఏజెంట్స్ అసోసియేషన్ పార్వతీపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక బెలగాం రైతు బజార్ సమీపంలో ఉన్న రిటైర్డ్ ఎంప్లాయిస్ సంఘ భవనంలో అగ్రిగోల్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.వి.నాయుడు, వి.తిరుపతిరావు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ సిఐడి అధికారుల రోజువారీ పనితీరు మెరుగుదలపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిల్లా కమిటీలు క్షేత్ర స్థాయి బాధితుల సమస్యలను తెలుసుకొని తదనుగుణంగా బాధితులకు న్యాయం జరిగేవిధంగా అగ్రిగోల్డ్ ఆస్తులను చిన్న కమతాలుగా విభజించి ఖాతాదారులకు పంచడం ద్వారా, ఏదయినా వేలంలో పాల్గొన్న సంస్థలకు లేదా వ్యక్తులకు సకాలంలో అప్పచెప్పడం ద్వారా మేలు చేకూరుతుందని అన్నారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.వి.నాయుడు మాట్లాడుతూ అసోసియేషన్‌లో ప్రతి బాధితుడు సభ్యత్వం పొంది అసోసియేషన్‌ను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రజా ప్రభుత్వంతో పని చేయించుకోవాల్సిన బాధ్యత అసోసియేషన్‌పై ఉందని దానికి బాధితులందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు దంపతులకు దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్వీఎస్ కుమార్, జిల్లా కార్యదర్శి సాలాపు అనంతరావు, బొబ్బిలి బ్రాంచ్ అధ్యక్షులు పి.ఈశ్వరనారాయణ, నాయకులు ఆర్.ఆదినారాయణ, మురళి డాక్టర్, బిటిఆర్ నాయుడు, యశోద పాల్గొన్నారు.

కెరియర్ గైడెన్స్‌పై అవగాహన

విశాలాంధ్ర - కురుపాం: నియోజకవర్గంలోని కురుపాం, జియమ్మవలస, గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, మండలాల్లోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా కెరియర్ గైడెన్స్-మెంటల్ హెల్త్‌పై శనివారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఐ.కిరణ్ కుమారి మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు 'పరీక్షలు ఎమార్కులే జీవితమా' అనే అంశంపై అవగాహన కల్పించారు. జిల్లా కెరియర్ గైడెన్స్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ రేవల్ల అనంతరావు రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. విద్యార్థులు చదవలేక కొందరు ఉద్యోగం రాలేదని కొందరు ఓడిపోయామని మరికొందరు ఇలా ఎన్నో కారణాలతో బ్రతుకు భారం అనుకుని తొందరపాటు నిర్ణయాలతో జీవితాన్ని అర్ధాంతరంగా ముగిస్తున్నారన్నారు. తక్కువ మార్కులు వచ్చినంత మాత్రాన జీవితాంతం అవి మన విజయాలను నిర్దేశించ లేవన్నారు.

ఆర్టీసీ డిపోలో స్వచ్ఛ సేవ

విశాలాంధ్ర - పాలకొండ: పాలకొండ ఏపీఎస్ఆర్టీసీ డిపోలో శనివారం స్వచ్ఛ సేవ కార్యక్రమం డిపో మేనేజర్ పి.వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. డిపోలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులతో కలసి సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ సేవా కార్యక్రమం చేయడం జరుగుతుందని మొక్కలు నాటడం తోపాటు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులందరూ సహకరించాలని కోరారు. అనంతరం కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ సెక్రటరీ బికే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈ-వ్యర్థాలపై అవగాహన

విశాలాంధ్ర - బలిజిపేట: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం బలిజిపేట సచివాలయ కార్యాలయంలో మూడవ శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరేష్, ఈవోపీఆర్డీ పుష్పారావు ఈ వ్యర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు వాణిజ్య వ్యాపార సంస్థలు గృహాలలో పాడైన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతర ప్లాస్టిక్ వస్తువులు శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రత్నకుమారి, ఎంపీడీవో నరేష్ శర్మ, ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ కిరణ్మయి, పంచాయతీ కార్యదర్శి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల మూసివేత ప్రక్రియ విరమించుకోవాలి

విశాలాంధ్ర - బలిజిపేట: నూతన విద్యా విధానం పేరుతో పాఠశాలలు మూసివేసే ప్రక్రియను విరమించుకోవాలని సిపిఎం పార్టీ మండల నాయకులు బొద్దాన భానుమూర్తి, యమ్మల మన్మధరావు అన్నారు. శనివారం పలగర గుడివాడ కాలనీలో 'ఊరు బడిని' రక్షించుకుందాం పేరిట సిపిఎం ముద్రించిన ప్రచార గోడపత్రికలను విడుదల చేశారు. ఇటీవల ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం వలన డ్రాప్ అవుట్స్ పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విజయవంతంగా నడుస్తున్న యూపీ పాఠశాలలను మూసేసి మూడు, నాలుగు, ఐదు, తరగతులను, మోడల్ స్కూల్ పేరుతో పాఠశాలల విలీనం చేయడం మంచిది కాదన్నారు. ఈ విధానం వలన ప్రాథమిక విద్య పూర్తిగా బలహీనపడే ప్రమాదం ఉందని కావున ప్రజలకు అసౌకర్యంగా ఉండే పద్ధతులు మార్చుకొని ప్రతి పంచాయతీకి ఒక మోడల్ స్కూల్‌ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, పాఠశాలలో తెలుగు ఇంగ్లీష్ మీడియం రెండింటిని సమాంతరంగా నెలకొల్పాలని డిమాండ్ చేశారు. గుడివాడ నిర్వాసితుల కాలనీలో పిల్లలను తరలించొద్దని కోరారు. ఈ దిశగా కేరళలో వామపక్ష ప్రభుత్వం తీసుకున్న విధానం వల్ల ప్రభుత్వ విద్యా రంగం బలపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరిసరాలు బాగుంటే - మనం బాగుంటాం

మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాలాంధ్ర - సాలూరు: మన చుట్టు ప్రక్కల ఉన్న పరిసరాలు బాగుంటే మనం బాగుంటామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం సాలూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్రా -స్వచ్ఛంధ్రాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్ తల్లిదండ్రులపైనే ఉందని వారిని జాగ్రత్తగా చూసుకో వాలని సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వమని వారికి ఎటువంటి అవసరాలు ఉన్నా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. ప్రతీ మూడవ శనివారం మన ఇళ్ళు, పని చేసే కార్యాలయాలతో పాటు చుట్టుప్రక్కల పరిసరాలను శుభ్రపరచుకోవాలని కోరారు.

స్వచ్ఛంధ్రాలో భాగంగా ఈ-వ్యర్థాల సేకరించి వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం ద్వారా సంపద సృష్టించడం ద్వారా జిల్లాకు అదనపు ఆదాయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిసిసి డిఎం మహేంద్ర, ఎంపీడీఓ గొల్లపల్లి పార్వతి, మండల పార్టీ అధ్యక్షుడు ఆముదాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధానికి పట్టణ ప్రజలు సహకరించాలి

ఎమ్మెల్యే విజయచంద్ర

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ప్లాస్టిక్ భూతాన్ని నిషేధించేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు బోనెల విజయచంద్ర పిలుపు నిచ్చారు. మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ-వేస్ట్‌ను పట్టణంలోని 30 వార్డుల పరిధిలో సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ - వేస్ట్ అనగా పనికిరాని, పనిచేయని ఎలక్ట్రికల్ వస్తువులు ఇంటి, కార్యాలయల వద్ద ఉండుట వలన అనేకమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని అలాంటి ఎలక్ట్రికల్ వస్తువుల సేకరణ కొరకు పురపాలక సంఘం పరిధిలో ప్రత్యేకమైన వెహికల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాలకవర్గ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ లక్ష్మి, ఏఈలు సన్యాసిరావు, అప్పారావు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కెవిపి రాజు, ఆర్ఐలు ఈశ్వర్‌రావు, వినయ్, శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో గిరి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - సాలూరు: జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లో గిరిజన గురుకులాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఉన్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులను స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అభినందించారు. పార్వతీపురం మన్యం జిల్లా, జోగంపేట గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులు జాతీయ స్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలైన జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్‌లలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా 137వ ర్యాంక్ సాధించిన ఎస్.నంద వర్ధన్ నిహాల్, 900వ ర్యాంక్ సాధించిన ఎస్.అఖిల్, 2864వ ర్యాంక్ సాధించిన పి.జగదీశ్వర్‌రావు, అలాగే జేఈఈ అడ్వాన్స్‌డ్ సెలెక్షన్ లిస్ట్‌కు ఎంపికైన ఇతర విద్యార్థులందరినీ ఆమె అభినందించారు. విద్యార్థుల కృషి, గురుకులాల నాణ్యమైన బోధన విధానం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వలన వీరు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చ గలిగారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఆర్‌ఎస్‌విజి కృష్ణా రావు, గణపతినాయుడు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - బెలగాం : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పార్వతీపురం బైపాస్ రోడ్డులో గల శ్రీ సౌజన్య హాస్పిటల్ నందు పార్వతీపురం అగ్ని మాపక కేంద్రం అధికారి జి.ప్రభాకర రావు తన సిబ్బందితో కలసి శనివారం అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. హాస్పిటల్ లో జరిగే అగ్ని ప్రమాదాలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అక్కడి సిబ్బందికి రోగుల సహాయ కులకు వివరించారు. హాస్పిటల్ లో ఫైర్ జరిగినపుడు సిబ్బంది ఆందోళన చెందకుండా ముందుగా రోగులను బయ టకు తరలించాలని, ఎత్తైన భవనాల్లో కిందకు దిగేందుకు ఎల్లప్పుడు మెట్ల మార్గంను ఉపయోగించాలని, లిఫ్ట్ ఎక్క రాదని, పొగ నిండిన గదిలో నేలపై ప్రాకుతూ బైటకు రావాలని, ప్రమాదం జరిగిన వెంటనే 101 లేదా 100 కి ఫోన్ చేయాలని ఎసి, జనరేటర్, ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు క్రమం తప్పకుండా పరిశీలిస్తుండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ అధికారి రమేష్, డాక్టర్ పిబిపిఆర్ నాయుడు (నాని) హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వెలగవాడలో స్వచ్ఛ సేవ

విశాలాంధ్ర - వీరఘట్టం/పాలకొండ: మండల పరిధి వెలగవాడ గ్రామంలో స్వచ్ఛ సేవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ-వ్యర్థాలను ప్రజల నుంచి సేకరించారు. అనంతరం పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని నినాదాలు చేస్తూ వీధులలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎస్.షర్మిల, బొమ్మాలిప్రసాదు, శ్రీహరి, గౌరీశ్వరి, పద్మజ, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వా స్థలాలు కజ్జా

ఎమ్మార్వో ఆదేశాలు బేఖాతర్...?
పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోని వైనం
కజ్జాలు, కట్టడాలను నిరోధించడంలో పూర్తిగా విఫలం

విశాలాంధ్ర - పాడేరు: అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రోజురోజుకి ప్రభుత్వ స్థలాలు కజ్జాకు గురవుతున్నాయి. గిరిజనేతరులు అక్రమ కట్ట డాలు యదేచ్ఛగా జరుగుతున్న కథనాలు విశా లాంధ్రలో వెలువడుతున్న విషయం పాఠకు లకు విధితమే. దానిపై ఎట్టకేలకు తహశీల్దార్ వి.త్రినాథ్ నాయుడు స్పందించారు. ఈ సంద ర్భంగా ఆయన విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లా డుతూ ప్రభుత్వ స్థలాల కబ్జాలు, గిరిజనేతరుల అక్రమ కట్టడాలపై నోటీసులు జారీ చేయాలని గ్రామ పంచాయతీ అధికారులకు స్పష్టమైన ఆదే శాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలను పంచా యతీ అధికారులు అలసత్వం వహిస్తున్నారన్నారు. దీని వల్ల ప్రజల్లో విశ్వాసం కోల్పోవాల్సి వస్తుందని, పలు ఆరోపణలు కూడా ఎదుర్కోవాల్సిన పరిస్థితి లేకపోలేదని అన్నారు. ప్రభుత్వ స్థలాలు కాపా డాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం చాలా విడ్డూరంగా ఉంది. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1/70 భూ బదలయింపు చట్టాన్ని కాపాడాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి కబ్జాదారులతో చేతులు కలిపి గిరిజన ప్రాంత హక్కులు చట్టాలను తుంగలో తొక్కుతు న్నారు. ఇటువంటి అధికారులపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి పాడేరు పట్టణంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి ప్రభుత్వానికి గండి పడకుండా ఆపాలని పలు గిరిజన సంఘాలు మేధావి వర్గాలు కోరుతున్నాయి.

ఎలక్ట్రానిక్ వ్యర్థాల వలన అనర్థాలు అధికం

జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర - చింతపల్లి: ఎలక్ట్రానిక్ వ్యర్థాల వలన అనర్థాలు అధికంగా ఉన్నాయని, వీటి నిర్మూలనకు ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేసి, గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పుడే ఈ వ్యర్థాలను అదుపు చేసే అవకాశం ఉంటుందని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అన్నారు. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం మండల కేంద్రమైన చింతపల్లిలో శనివారం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్చార్జి ప్రాజెక్ట్ అధికారి అభిషేక్ గౌడ్‌తో కలిసి పర్యటించిన ఆయన మండల కేంద్రమైన చింతపల్లిలో ఏర్పాటు చేసిన ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ కార్యక్రమం స్టాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయతీ అధికారి పీఎస్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, సర్పంచ్ దురియా పుష్పలతలు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ లకు పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్‌లు మాట్లాడుతూ భూకంపాలు, వరదలు, వచ్చినప్పుడు జరిగే ప్రమాదాల కంటే ఈ - వ్యర్థాల వలన సంభవించే హానికరమే ఎక్కువగా ఉందన్నారు. ఈ వ్యర్థాలను అరికట్ట డమనేది ఏ ఒక్కరితోనో సాధ్యమయ్యే పరిస్థితి లేదన్నారు. వ్యర్థాలను పూర్తి స్థాయిలో నిర్మూలించడానికి అధికారులకు ప్రజల నుండి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి, మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఏపీడీ లాలం సీతయ్య, ఎంపీడీవో యుఎస్‌వి శ్రీనివాసరావు, ఐసీడీఎస్ సీడీపీఓ జివి రమణ, వెలుగు ఏపీఓ శ్రీనివాసరావు, ఎంఈఓలు పనసల ప్రసాద్, జి.బోడం నాయుడు, గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ జి.స్వర్ణలత, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులతోపాటు తెదేపా, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు, వంతల బుజ్జి బాబు, బాలకృష్ణ పాల్గొన్నారు.

నాణ్యతను గాలికి వదిలేసిన ఇంజనీరింగ్ అధికారులు

విశాలాంధ్ర - రంపచోడవరం: గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులు నాణ్యతను గాలికి వదిలేసి కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి గిరిజన ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారని సీపీఐ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్య దర్శి పొట్టిక సత్యనారాయణ ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక రంపచోడవరం పార్టీ కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రంపచోడవరం ఏడు మండలాల పరిధిలో రోడ్లు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ఐటీడీఏ పీఓ పూర్తిగా విఫలం అయ్యారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు గ్రీవెన్స్‌లో దరఖాస్తులు చేసుకున్నా అవి బుట్ట దాఖలవుతున్నాయి తప్ప పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. ఆకు మామిడి కోట నుండి పాతకోట వరకు రోడ్డు మంజూరై ఏళ్లు గడుస్తున్నా అవి పూర్తి చేయడంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. పది రోజుల క్రితం నుండి హడావిడిగా పాత రోడ్డుపై కొత్త తారు అనే చందంగా నాణ్యతను గుత్తేదారులకు పూర్తిగా తాకట్టు పెట్టి పోతవరం నుండి ఆకు మామిడి కోట వరకు రోడ్డు నిర్మాణం చేపట్టారన్నారు.

21న విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - జీకే వీధి: విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా ఈనెల 21వ తేదీ సోమవారం జీకే వీధి మండల పరిధిలో సప్పర్ల, ధారకొండ, దుప్పుల వాడ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు తెలపారు. సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగుతుందని పైన పేర్కొన్న గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - హుకుంపేట: గిరిగ్రామాల్లో ప్రైవేట్ సంస్థలు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. హుకుంపేట వారపు సంతలో యూనిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య

శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో వారపు సంతల్లో ఉచితంగా కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల మూలంగా గిరిజనులు ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకునే వీలు కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు తులసీరావు, సీనియర్ నాయకులు లక్ష్మణుడు, ఎంపీటీసీ కొమ్మ రమ, సూర్యకాంతం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీలేరులో స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర - సీలేరు: జీకేవీధి మండలం సీలేరులో శనివారం ఏపీ జెన్కో ఇంజనీర్లు, ఉద్యోగులు కాంట్రాక్ట్ కార్మికులు డిఏవి పాఠశాల విద్యార్థులు సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా జెన్‌కో కార్యాలయాలు పరిసర ప్రాంత కాలనీల్లో చెత్త చెదారాలను వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేశారు. అలాగే డిఏవి పాఠశాల ఆవరణ పరిసరాల్లో కూడా వ్యర్థాలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ జెన్కో ఏడీఈలు టి.అప్పలనాయుడు దుర్గాప్రసాద్ ఏఈ సురేష్‌తో పాటు ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

సమాజంలో శాంతి స్థాపనే లక్ష్యం

విశాలాంధ్ర - పాడేరు: సమాజంలో ప్రేమ, శాంతిస్థాపనే లక్ష్యంగా అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో శనివారం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆరాధన టీవీ యాజమాన్యం పిలుపుతో గత 14 సంవత్సరాలుగా చేస్తున్న ఈ కార్యక్రమం బిషప్ సిహెచ్.దైవకృప పర్యవేక్షణలో పాడేరు పాస్టర్స్ వెల్ఫేర్, యునైటెడ్ క్రిస్టియన్ యూత్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో జరిగింది. పాస్టర్ శామ్యూల్ జాన్ ప్రార్థన చేయగా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవిప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. గీతాలాపనలు, ప్రసంగాలు, ప్రార్థనలు చేస్తూ ఆర్‌టిసి కాంప్లెక్స్ నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ సెంటర్ మీదుగా సుంద్రుపుట్టు జంక్షన్ చర్చి వరకు సాగింది. యుసివైఎ ఫౌండర్, చీఫ్ ఆర్.జాన్, పాస్టర్స్ వి.మోసెస్, ఎం.బాబు రావు, పి.ఫ్రెడ్రిక్, జి.తిమోతి, వైవై రత్నం, పి.డేవిడ్, ఎస్.అబ్రహం, కెవి సుధాకర్, పాల్ బిల్లీ గ్రేహం, బ్రదర్ జె.సైమన్ సింహాచలం, తదితరులు యేసు పునరుత్థానమును గూర్చి ప్రసంగించారు. కార్యక్రమంలో పాస్టర్స్ సిహెచ్.బుచ్చయ్య, ప్రేమ్ కుమార్, ఎం.దాని యల్, వి.మత్స్య రాజు, వి.జాషువా, యోబు, యుసివైఎ ప్రతినిధులు బి.ఎలీషారావు, కె.భాస్కరరావు, కె.సత్యారావు, ఎం.స్టీవెన్ శ్రీనివాస్, డి.రవికుమార్, గ్లోరియస్, సంజీవ్, ఆయా సంఘాల పాస్టర్లు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర - అనంతగిరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా ఉంటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏవివి కుమార్ తెలిపారు. అల్లూరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహి స్తున్నామని తెలిపారు. ఈ శనివారం మండ లంలో ఉన్న అన్ని సచివాలయ కేంద్రాలలో నిర్వహించా మని అన్నారు. ఇందులో భాగంగా అనంతగిరి గ్రామ సచివాలయం వద్ద ఈ వ్యర్థాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా పాడైపోయిన ఎలక్ట్రికల్ వస్తువులు, వాటి విడి భాగాలు, వైర్లు ఇతర విద్యుత్‌కు సంబంధించి వస్తువులను సేకరిం చామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద, కిరాణా షాపుల నుండి, ప్రజల వద్ద ఈ వ్యర్థాలు సేకరించామని అన్నారు. కార్యక్ర మంలో జిల్లా పరిషత్ సభ్యులు గంగరాజు, స్థానిక సర్పంచ్ సోమల రూతునాగులు, బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, పంచాయతీ విస్తరణ అధికారి ధర్మారావు, ఉపాధి హామీ ఏపీవో, పంచాయతీ కార్యదర్శి దేవా సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

20 నుండి ఎర్ర గొండమ్మ జాతర

విశాలాంధ్ర - కొయ్యూరు: సాంప్రదాయకంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆహ్లాదపరిచే వివిధ సన్నివేశాలతో శ్రీ ఎర్ర గొండమ్మ జాతర మహోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ, ఉత్సవ కమిటీలు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ గొడ్డేటి మహేష్ తెలిపారు. ఈనెల 20 నుండి 23 వరకు నాలుగు రోజులు పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, శక్తి వేషాలతో ఘటాలు ఊరేగింపు ఆహ్లాదకరంగా అద్భుతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతర మహోత్సవంలో ఎటువంటి అసాంఘిక సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులతో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగ కుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.

గంజాయి సాగు రవాణా నేరం

డీఎస్పీ షాభాజ్ అహ్మద్

విశాలంధ్ర - జి.మాడుగుల: మన్యంలో గిరిజనులు గంజాయి సాగుకు దూరంగా ఉండాలని పాడేరు డీఎస్పీ షాభాజ్ అహ్మద్ అన్నారు. శనివారం లువ్వాసింగి పంచాయితీ సంగులోయలో గంజాయి సాగు రవాణాపై స్థానిక గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత గంజాయి సాగు చేపట్టినా వాటిని రవాణా చేసిన చట్టరీత్య నేరమని సూచించారు. గంజాయి జోలికి పోవద్దని సాంప్రదాయ పంటలు పసుపు, పిప్పళ్లు మోడి, కాఫీ మిరియాల సాగు పంటలు పండించి ఆర్థికంగా ఆరోగ్యంగా జీవించాలని డీఎస్పీ సూచించారు. అనంతరం యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ షణ్ముఖరావు, స్థానిక సర్పంచ్ కొండపల్లి అప్పలమ్మ, వైసీపీ నేత కొండపల్లి సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పంచాయతీలో స్కానర్ల ఏర్పాటు

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: రాష్ట్రంలో యువత చెడు మార్గంలో నడవకుండా (డ్రగ్స్) మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా మహిళలపై జరుగుతున్నటువంటి దాడుల పట్ల పోలీసు వ్యవస్థ పనితీరు పట్ల ప్రజల స్పందించే విధంగా వినూత్నంగా ప్రతి పంచాయతీ కార్యాలయాలలో సెంటర్లలో ఈ స్కానర్లను స్థానిక పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో పెట్టడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ మాట్లాడుతూ యువతను సక్రమమైన మార్గంలో నడిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న టువంటి కృషి అభినంద నీయమని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, ఐటీడీపీ కన్వీనర్ సిద్దు పాల్గొన్నారు.

రూ.9.66 లక్షల విలువైన ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర - సాలూరు: ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు (సిడబ్ల్యుఎస్ఎన్) రూ.9.66 లక్షల సహాయ, ఉపకరణాలను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పంపిణీ చేశారు. శనివారం సాలూరు మున్సిపల్ కార్యాలయంలో సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్-ఎస్ఏ) కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై వాటిని పంపిణీ చేశారు. ఏఎల్ఐఎంసీఓ సహకారంతో ఎస్ఎస్ఏ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించే కార్యక్రమాన్ని నిర్వహించింది. రూ.9.66 లక్షల విలువైన చక్రాల కుర్చీలు, బ్రెయిలీ కిట్, సీపీ వీల్ చైర్లు, క్రచ్ ఎల్బో, రోలేటర్, ట్రైసైకిల్, వాకింగ్ స్టిక్, టీఎల్ఎం కిట్‌తో సహా దాదాపు 173 ఉపకరణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రసంగిస్తూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు మంచి సహకారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అటువంటి పిల్లల సంరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె అన్నారు. వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు. ఇటీవలి కాలంలో భామినిలో రూ.26 లక్షల విలువైన సహాయ, ఉపకరణాలు పంపిణీ చేయడంతోపాటు అలిమ్‌కో సహకారంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గుర్తింపు శిబిరాలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, పట్టణ,మండల తెదేపా అధ్యక్షులు నిమ్మాది చిట్టి,ఆముదాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - సీలేరు: మూడు సంవత్సరాల తర్వాత జరగబోయే ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో జటిలమైన ఆదివాసీ సమస్యలపై పూర్తి స్థాయిలో చర్చించాలని దండకారుణ్య విమోచన సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్రా మార్క్ రాజు కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ చట్టాలు, హక్కులు ఉల్లంఘించకుండా ఆదివాసీ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఐటీడీఏ పాలకవర్గ సమావేశం కీలకమన్నారు. ఇలాంటి సమావేశాలు ఏడాదికి రెండు మూడు సార్లు జరగాల్సి ఉండగా పంచాయతీ వ్యవస్థతో పాటు ఐటీడీఏ పాలకవర్గ సమావేశాలను గత ప్రభుత్వం నిర్వహించలేదని చెప్పారు. ఆదివాసీలకు అవసరమై ఉద్యోగ, చట్టం, ఆదివాసీ భూచట్టాలు, కట్టుదిట్టంగా అమలు చేయాలని, అక్రమ కట్టడాలని ఆపాలని కోరారు. టూరిజం విషయంలో ఆదివాసీల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా వారికి నచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఈ విషయంలో ప్రజాప్రతినిధులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణపై అవగాహన నిర్వహించారు. సూపరింటెండెంట్ డా. కోటిరెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం పెరగడం వల్ల ఈ-వ్యర్థాలు గణనీయంగా ఉత్పత్తి అవుతున్నాయని, సరిగ్గా నిర్వహించకపోతే, ఈ-వ్యర్థాలు సీసం, పాదరసం, కాడ్మియం వంటి విషపూరిత పదార్థాల ఉనికి కారణంగా తీవ్రమైన పర్యావరణ, ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను బాధ్యతాయుతంగా నిర్వహించడానికి, మన పర్యావరణాన్ని రక్షించడానికి కలిసి పని చేద్దాం చెప్పారు. ఈ కార్యక్రమంలో డా రమణారావు, డాక్టర్ సాయి కిషోర్ రెడ్డి, డాక్టర్ జ్యోష్ణ ప్రియ, డాక్టర్ భరద్వాజ్, ఎస్ఎన్సియూ మెడికల్ ఆఫీసర్ డా. సుధీర్, శానిటరీ వర్కర్స్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

కురుపాంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ

విశాలాంధ్ర - కురుపాం: గుడ్ సమారిటన్ లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ డి.రాజు, పరజపాడు పాస్టర్ తిమోతి ఆధ్వర్యంలో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు. పునరుద్ధాన పండగ (ఈస్టర్) సందర్భంగా వైరిచర్ల కాలనీ, శోభలత దేవి, మెయిన్ రోడ్డు, బ్యాంక్ వీధి, ప్యాలస్ రోడ్డు మీదుగా రన్ ఫర్ జీసస్ స్లొగన్స్ చేస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు డి.ప్రదీప్, రాజారత్నం, కోట సుందర సుదర్శన్, యవ్వనస్తులు అశోక్, సాగర్, హదర్స, హోవీలా, ప్రణీత్, మణీత్, చందు తదితరులు పాల్గొన్నారు.

తడి - పొడి చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలి

కలెక్టర్ దినేశ్‌కుమార్

విశాలాంధ్ర - జి.మాడుగుల: తడి పొడి చెత్తను చెత్త సంపద కేంద్రాల్లో తరలించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేశ్‌కుమార్ అధికారులకు ఆదేశించారు. మండలంలోని సింగర్భ పంచాయతీలో నిర్మించిన చెత్త సంపద కేంద్రాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. గ్రామాల్లో తడి పొడి చెత్తను వేరు చేసి సమీప చెత్త సంపద కేంద్రంలో తరలించే విధంగా కృషి చేయాలన్నారు. చెత్త సంపద కేంద్రం నిర్వహణ డ్వాక్రా గ్రుపులకు అప్పజెప్పాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప కలెక్టర్ అభిషేక్‌గౌడ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, ఎంపీడీవో ఎస్ దేవిడ్‌రాజు, తహసీల్దార్, జి.రాజ్‌కుమార్, ఎంపీపీ అప్పలరాజు, సర్పంచ్ కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి శూన్యం

రాష్ట్ర జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: గత వైసిపి ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి శూన్యమని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ గత వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి శూన్యమని కనీసం అభివృద్ధికి నిధులు కేటాయించలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉండేదని వైసీపీపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కేవలం భూములు దోచుకోవటం దొంగలు ఊర్లు ఊర్లు పంచుకున్నట్టు దోచుకొనే పనిలోనే వైసిపి ప్రభుత్వం ఉండేదని ఇష్టారాజ్య పరిపాలన చేసే వారని, కనీసం ఆరోజు ఎమ్మెల్యేగా కూడా మంత్రులకు గౌరవం ఇవ్వలేని పరిస్థితుల్లో గత జగన్ ప్రభుత్వం ఉండేదన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయడంలో పూర్తిగా గత జగన్ ప్రభుత్వం విఫలమైందని కనీసం రాష్ట్రంలో ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉండేదన్నారు. ఒక్కరికి కూడా ఒక పెన్షన్ గాని, రేషన్ కార్డు గాని ఇవ్వలేని దుస్థితిలో గత వైసిపి ప్రభుత్వం ఉందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని ప్రజలు మెచ్చిన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని, అభివృద్ధి సంక్షేమంతో పాటు నిధులు కేటాయించి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. వైసీపీ గత పాలనలో కార్మికులందరూ రోడ్డు మీద పడ్డారని, నిరుద్యోగులకు కనీసం ఉద్యోగం ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. త్వరలో కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు కల్పిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కంపెనీలు పెట్టి తద్వారా 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏ మారుమూల గ్రామంలో వెళ్లిన సిమెంట్ ఇల్లు కట్టుకుంటున్నారని రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, దారేలా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి, ఎంపీటీసీ మహిళా నాయకులు మహేశ్వరి, అందివ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, క్లస్టర్ ఇన్చార్జి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వృక్షాన్ని తొలగించిన పోలీసులు

విశాలాంధ్ర - మోతుగూడెం: డొంకరాయి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న విల్లర్టి గ్రామ శివారులో గాలులకు రోడ్డుకి అడ్డంగా భారీ వృక్షం పడటంతో డొంకరాయి - సీలేరు ప్రధాన రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది, విషయం తెలుసుకున్న డొంకరాయి పోలీసులు స్థానికుల సహాయంతో చెట్టును తొలగించి, రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చేశారు.

24న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో ఈనెల 24వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీపీ కారం లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి రామాంజనేయ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశమునకు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు మండలంలో నెలకొన్న సమస్యలపై తగు సమాచారంతో సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరారు.

ఎలక్ట్రానిక్ వేస్ట్‌పై అవగాహన

విశాలాంధ్ర - మోతుగూడెం: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్రా - స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం ఏ.పి. జెన్ కో లోయర్ సీలేరు ఉద్యోగుల, కాంట్రాక్ట్ కార్మికులు ఆధ్వర్యంలో మోతుగూడెంలో ఎలక్ట్రానిక్ వేస్ట్‌పై మార్కెట్ సెంటర్ నుంచి జగదాంబ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక డీ.ఏ.వి స్కూల్‌లో విద్యార్థులకు ఎస్.ఈ. డి.చిన కామేశ్వరరావు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఈ టెక్నికల్ వరప్రసాద్, ఎస్ఏఓ వరప్రసాద్, యూనియన్ నాయకులు కిరణ్, ఆనంద్ బాబు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - హుకుంపేట: ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ కోరారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ప్లాస్టిక్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన పంటలు నాశనమై, నీరు కలుషితమై అనేక రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతుందని, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు వలన పంటలు పండక రైతుల సైతం నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన కలిగే నష్టాలపై గ్రామాలలో అవగాహన తప్పనిసరి అన్నారు. వ్యాపారులందరూ ప్లాస్టిక్ నిషేధించడానికి సహకరించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఈశ్వర్‌రావు, కార్యదర్శి సత్యనా రాయణ, ఏవో సన్యాసిరావు, అంగన్వాడి సూపర్వైజర్ అప్పలనరస, వీఆర్పీ రామయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాంగుల కృషి తాత్కాలికం కాదు.. శాశ్వతం

కళాశాల ప్రహరీ కోసం జగత్ రాయ్ చేసిన కృషి అభినందనీయం
పాడేరు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్

విశాలాంధ్ర - చింతపల్లి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు సంబంధించి ప్రహరీ (రక్షణ గోడ) నిమిత్తం కళాశాల గ్రంథాలయ అధ్యాపకుడు తాంగుల జగత్ రాయ్ చేసిన కృషి అభినందనీయమని పాడేరు సబ్ కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్టు అధికారి శౌర్యమన్ పటేల్ అన్నారు. డిగ్రీ కళాశాల 17వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని విద్యను అభ్యసించాలన్నారు. అదే క్రమంలో ఆసక్తిగల రంగంలో రాణించేందుకు ముందస్తు ప్రణాళిక ఉండాలన్నారు. నేటి విద్యార్థినీ, విద్యార్థులే రేపటి ఉన్నత ఉద్యోగులు, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, పాలకులు అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే క్రమంలో కళాశాల ఆవరణలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేసిన అధ్యాపకులను ఆయన అభినందించారు. ఈ క్రమంలో కళాశాలకు ప్రహరీ లేకపోవడంతో మద్యం ప్రియులు రాత్రిపూట చేస్తున్న అసాంఘిక కార్యక్రమాల కారణంగా విద్యార్థిని, విద్యార్థులు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను పలుమార్లు అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కళాశాల రక్షణ, విద్యార్థుల భద్రత కోసం కళాశాల ప్రహరీ తో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు కోటి 50 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యేందుకు కృషి చేసిన కళాశాల గ్రంథాలయ అధ్యాపకుడు తాంగుల జగత్ రాయ్ ని కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులతో కలసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి చొరవతో కళాశాలకు రక్షణ గోడ నిర్మాణం కోసం కృషి చేసిన జగత్ రాయ్ అభినందనీయుడన్నారు తరతరాలకు నిలిచిపోయే ప్రహరీ నిర్మాణం కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి, గ్రంథాలయ అధ్యాపకుడు తాంగుల జగత్ రాయ్ ల కృషి ఫలితంగా ఈ ప్రాంత విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.1.5 కోట్ల నిధులు మంజూరు చేయడం సంతోషకరం అన్నారు. త్వరలోనే ఈ నిధులతో ప్రహరీ నిర్మాణం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాత్రుడు, అధ్యాపకులు డాక్టర్ రమణ, లీలా పావని, డాక్టర్ కెజియా, డాక్టర్ సంతోషి, రవీంద్ర నాయక్, జగదీష్ బాబు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సంపద కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - మోతుగూడెం: స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ ఆంధ్రలో భాగంగా మోతుగూడెం పంచాయతీలో సంపద కేంద్రాన్ని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ ప్రారంభించారు. ఎనిమిదిన్నర ఏళ్ల క్రితం ఎనిమిది లక్షల రూపాయలతో చెత్త నుంచి సంపద తయారు చేయాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని నిర్మించి, ఆరు లక్షల రూపాయలతో తడి చెత్త పొడి చెత్త వేరు చేసే రెండు యంత్రాలను కొనుగోలు చేశారు. భవనానికి కాంక్రీట్ పిల్లర్లను ఏర్పాటు చేసి దానిపై తాటాకులతో పైకప్పు నిర్మించగా రెండేళ్లకే పై కప్పు కూలిపోయింది. తరువాత యంత్రాలు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తుప్పు పట్టి నిరుపయోగంగా మారాయి. ఈ తరుణంలో చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ పునర్ నిర్మించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా గత ఎనిమిదిన్నర సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్న కేంద్రాన్ని వీలైనంత త్వరగా వినియోగంలోకి తీసుకురావాలని మోతుగూడెం పంచాయతీ సెక్రెటరీ గుంపినపల్లి మోహన్‌కు ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి కాంక్రీట్ పిల్లర్లపై రేకుల షెడ్డు నిర్మించి చుట్టుప్రక్కల ఇనుప కంచెను ఏర్పాటు చేసి, విద్యుత్ సౌకర్యం కల్పించి బోర్ కూడా వేయించారు.

వై.రామవరంలో స్వచ్ఛాంధ్ర

విశాలాంధ్ర - వై.రామవరం: మండలంలో శనివారం స్వచ్ఛా ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని పలు సచివాలయాల పరిధులలో నిర్వహించారు. ఎంపీడీవో బాపన్న దొర ఆద్వర్యంలో ఈ వేస్టేజ్ కార్యక్రమం ద్వారా పాడైన ఎలక్ట్రానిక్ సామాగ్రిని సేకరించి, మండలం లో పలు చోట్ల పరిసరాలు శుభ్రం చేశారు.గ్రామ సభలు పెట్టి అవగాహన కల్పించారు. ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి శివకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - చింతపల్లి: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సుమారు 19 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత కరువైందన్నారు. ఉపాధి హామీ పథకము దేశంలోనే ఆంధ్రప్రదేశ్. మొదటి స్థానంలో నిలబెట్టడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల కృషి కీలకమైనదని గుర్తు చేశారు .ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రస్తుతము ఇస్తున్న వేతనం 5745 రూపాయలు మాత్రమేనని చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించడం చాలా కష్టతరంగా ఉందని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు స్పందించి ఫీల్డ్ అసిస్టెంట్ యొక్క కష్టాలను గుర్తించి కనీస వేతనం 26,000 చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రములో ప్రభుత్వం మారినప్పుడల్లా రాజకీయ నాయకుల కన్ను ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మీద పడి ఫీల్డ్ అసిస్టెంట్లు మార్చాలని రాజకీయ నాయకులు ఒత్తిడి తేవడం అన్యాయం అన్నారు. సుమారు 2019 నుంచి పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లను రెగ్యులర్ చేయాలని ఎఫ్ ఎ ఎస్ ఎం జె ఎం ల అందరికీ ఎఫ్ టి ఈ లను వర్తింప చేయాలన్నారు. అర్హత , అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించాలని కోరుతున్నామని జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయమే మేలు

విశాలాంధ్ర - బలిజిపేట: మండలంలోని నారాయణపురం గ్రామంలో ఎంఏఓ మూడడ్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రి మాన్సూన్ డ్రై షోయింగ్ అంటే ప్రధాన పంటకు ముందు సుమారు 30 రకాలు ఎకరాకు కనీసం 12 కేజీలు చొప్పున విత్తనాలు జల్లుకొని 40 రోజుల తర్వాత భూమిలో కలియదున్నడం అని సాగు వలన రైతుకి, భూమికి, పర్యావరణానికి, ప్రధాన పంట వినియోగదారునికి కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ రకాల విత్తనాలను వేయడం వలన ఎకరాకు సుమారు ఎనిమిది మెట్రిక్ టన్నుల పచ్చిరొట్ట ఎరువు లభించడం, జీవ వైవిధ్యముతో పాటు భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందని, వివిధ రకాల వేర్లు వివిధ లోతుల్లో భూములోనికి చొచ్చుకుపోవడం వలన భూమి గుల్లబారి నీటిని పట్టి ఉంచే గుణం పెరగడం వలన తేమ శాతం పెరుగుతుందని తద్వారా తర్వాత వేసిన పంటలు నీటి ఎద్దడి నుండి తట్టుకునే సామర్థ్యం కలిగి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో భాను, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, లక్ష్మి తిరుపతిరావు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కండి

విశాలాంధ్ర - జి.మాడుగుల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌పై అందరూ భాగస్వాములు కావాలని స్థానిక రేంజ్ అధికారి ఆర్. అప్పలనాయుడు పేర్కొన్నారు. ప్రతి మూడవ శనివారం నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రేంజ్ కార్యాలయంలో తమ సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయం సమీపంలో చెత్తను పూడ్చి తరలించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో వివిధ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ అధికారులు జె.శ్రీరాములు, వివి. నాయుడు, విజయ నిర్మాల, ఫారెస్ట్ బీట్ అధికారులు ఎస్‌కె.సంధ్య, జె.మాదవి,సిబ్బంది మాతె బాలన్న, కంట సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన సమాజం

విశాలాంధ్ర - చింతపల్లి: ఐసిడిఎస్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, శిశువులు, చిన్నారులు, కిశోర బాలికలకు పోషణ అందిస్తున్న ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు అభినందనీయులని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. శనివారం చింతపల్లి వచ్చిన వారు స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ జీవి రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పోషణ పక్షోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు బాలింతలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ నుంచి అంగన్వాడీల ద్వారా గ్రామ గ్రామాన గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించడమే గాక వారి ద్వారా జన్మించే శిశువులకు, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు అభినందనీయులు అన్నారు. గర్భిణీలు బాలింతలు ఆరోగ్యంగా ఉంటేనే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా జన్మించేందుకు అవకాశం ఉంటుందన్నారు. జన్మించిన శిశువులు ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యవంతంగా ఉంటుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ రమణ (రమణి) ఆధ్వర్యంలో గర్భిణీలకు కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ సమక్షంలో తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, స్థానిక ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్ పుష్పలత, ఎంపీటీసీ ధార లక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్లతో కలసి సీమంతాలు నిర్వహించారు.

సభ్యత్వాల కార్డులు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - జి.మాడుగుల: టీడీపీ కల్పిస్తున్న సభ్యత్వాల గుర్తింపు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని భీరం సర్పంచ్ మాధుల రత్నకుమారి కోరారు. శనివారం భీరం పంచాయితి సలిమరేంగి గ్రామంలో పార్టీ కార్యకర్తలకు సభ్యత్వాల గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వాలు పొందడం కుటుంబాలకు భరోసా అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొతారి బొంజుబాబు, చిన్నయ్య, మహిళాలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాల నివారణే ధ్యేయం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: ప్లాస్టిక్ వ్యర్థాల నివారణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు. కంప్యూటర్, టివి, ఫ్రిజ్, సెల్ ఫోన్, బ్యాటరీ వంటి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పారవేయడం, వాటిలో ఉండే లెడ్, మెర్క్యూరి వంటి లోహాలు మట్టి, నీటితో కలిస్తే మానవులకు కిడ్నీ, చర్మ వ్యాధులు వస్తాయని తెలిపారు. ఈ వ్యర్థాల నివారణ కొరకు అవగాహన కల్పించేందుకు జడ్డంగి, సింగంపల్లి ఆశ్రమ పాఠశాల, రాజవొమ్మంగి గ్రామంలలో ర్యాలీ చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అల్లు సత్యనారా యణ, ఎంపీడీఓ యాదగిరిశ్వరరావు, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ గొల్లపూడి రమణి, మండల టీడీపీ అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, పంచాయితీ, రెవెన్యు, అంగన్‌వాడి సిబ్బంది, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.